## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 118

# దేవుడు తగిన సమయములో పనిచేస్తాడు

## (God Acts in due season)

గలతీ. 4:1-7, "మరియు నేను చెప్పునదేమనగా, వారసుడు అన్నిటికిని కర్తయై నా యున్నంతకాలము అతనికిని దాసునికిని ఏ బేధమును లేదు. తండ్రి చేత నిర్ణయించబడిన దినము వచ్చువరకు అతడు సంరక్షకుల యొక్కయు గృహ నిర్వాహకులు యొక్కయు ఆధీనములో యుండును. అటువలె మనమును బాలురమై యున్నప్పుడు లోక సంబంధమైన మూల పాఠములకు లోబడిదానులమై యుంటిమి. అయితే కాలము పరిపూర్ణమైనపుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీ యందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడిన వాడాయెను. మరియు మీరు కుమారులైయున్నందున నాయనా తండ్రీ. అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములోనికి పంపెను. కాబట్టి నీవిక దాసుడవుకావు కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు".

దేవుడే స్వయముగా యేసుక్రీస్తులో శరీరధారిగా మారినపుడు, వాగ్దానము నెరవేరి యున్నది. కాలము పరిపూర్ణమైనపుడు, మన దినములకు ఈ వాగ్దానము సజీవమై పైకి వచ్చినది. మనము మనదారిగుండా కృతజ్ఞతలో మరియు సంపూర్ణమైన సంతోషముతో నడువవచ్చును, ఏలయనగా ఆ మహిమకరమైన వాగ్దానము ఎక్కువగా, ఎంతో ఎక్కువగా, తగినసమయములో మన జీవితములో నెరవేర్చ బడతాయి. అది మనకు అవసరమైనపుడు, ఆయన సమయములో ఆయన ప్రత్యక్షతనిస్తాడు. తగిన సమయములో అనగా భావము, ఆయన యొక్క సమయములో, దానిని ఆయన జగత్తుపునాదికి ముందే నిర్ణయించి యున్నాడు. నేను 'ప్రసంగి యొక్క మాటను జ్ఞాపకము చేసికొనుటకు ఇష్టపడతాను (ప్రసంగి 3:15).

"ముందే జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినవేబీ జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును".

ఇంక ముందుకు మనము చదివితే ప్రసంగి 8:5-6,

“ధర్మము నాచరించువారికి కీడేమియు సంభవించదు; సమయము వచ్చుననియు న్యాయము జరుగుననియు జ్ఞానులు మనస్సున తెలిసికొందురు”.

ఓ, మనము గుర్తుంచుకొందాము, దేవుడు తన మాటను పలికిన వెంటనే, అది శాశ్వితముగా ముగించబడియున్నది. “మరియు దేవుడన్నాడు: వెలుగు కలుగును గాక! ఎ మరియు అక్కడ వెలుగువచ్చినది (ఆది 1:3). మధ్యలో ఎన్నిసంవత్సరములు యుండి యున్నవో, దేవునికి మాత్రమే తెలుసు-అయినను అక్కడ వెలుగున్నది! దేవుడు పలికిన వాగ్దానములన్నియు, ఆయన కొరకు ఇదివరకే సంభవించియున్నవి, మరియు మన మధ్యలో, ఆయన సమయములో, లోనికి ప్రత్యక్షపర్చబడియున్నవి.

కాబట్టి అనధికారపూర్వకమైన అనువాదములు, జ్ఞానయుక్తమైన తర్కములు, ఏదో సాధించాలనే ప్రయాసతో కూడిన స్వంత ప్రయత్నాలు, సంపూర్ణముగా స్థానమునకు బయట ఉన్నవి. ఆది 3:4-5 లో మనము చూడగలిగినట్లుగా, అది సర్పము యొక్క మార్గమై యున్నది. సర్పము అన్నాడు, “అందుకు సర్పము మీరు చావనేచావరుబీ ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరువబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగినవారై దేవతలవలె యుందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా”, వాక్యమును తప్పుగా అనువాదము చేసినందున, మానవాళికి మరణము, దు:ఖములు, దౌర్భాగ్యమును తెచ్చింది.

అందుచేత మనము సంపూర్ణముగా మన పాత అలవాట్లకు, మన పాత తలంపులకు, ఉద్దేశములకు చనిపోయే సమయము వచ్చియున్నది, అప్పుడు దేవుని తలంపులు మనలోనికి జన్మిస్తాయి. మరియు క్రీస్తుయొక్క మనసు మనలో ఉండగలదు ఆయన వాక్య మనస్సు. మనము వుండియున్న మన మత క్రమములకు మనము చనిపోయి, మరియు క్రుళ్ళిపోవలసి యున్నది. పైనుండి నూతన జన్మ సంభవించుటకు ముందు ఇది జరగవలసియున్నది. చనిపోవుట నూతనజన్మను ముందుకు తెస్తుంది (యోహాను 3:1,8; యోహాను 12:20, 25).

మనము ఏమాత్రము మంచివారము కాదని మనము నిజముగా గ్రహించి నట్టైతే, మనసొంత ఉద్దేశములను మనసొంత ప్రత్యక్షతలను, వాదములను, అన్ని

తెలుసు అనేవారము అనువాటిని మనము ఆపివేయాలి. రోమా 3:12లో దేవుడు వాక్యము చెప్పుట లేదా.

“అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి. మేలుచేయువాడు లేడు, ఒక్కడులేడు”.

అప్పుడు ప్రతి మతసంబంధమైన దోషారోపణ ఆత్మ పడిపోయి నెమ్మదిగా ఉంటుంది. ప్రతి వేషధారణతో కూడిన అహంకారయుక్తమైన అసహనము చనిపోతుంది, మరియు అప్పుడు, మనము జీవిస్తాము (రోమా 1:17). పరిశుద్ధాత్మ ద్వారా ఇవ్వబడిన ప్రత్యక్షత ద్వారానే అది కృపద్వారా మనకు ఇవ్వబడి యున్నది. దానికి మనము అర్హులము కాము. (ఎఫెసీ 2:3,10), పెండ్లికుమారుడు, మన ప్రభువైన యేసుక్రీస్తు, తన్నుతాను ఆయన యొక్క వధువులో ప్రత్యక్షపర్చుకొనును. ఆయన తన్నుతాను తెలియపర్చుకుని మరియు ఆయన వాక్యమును బయలు పర్చినపుడు, అది అర్హతలేని కృపగా మిగిలియుంటుంది. (1 పేతురు 1:13).

ఆయన కుమారులు దేవుని యొక్క ఆత్మ ద్వారా ఇప్పుడే మనము జీవించుచున్న వాక్యపు యుగములో బ్రతికించబడి సజీవముగా చేయబడి ఒక నిప్పురవ్వ దేనినైనా మండించురీతిగా వారు సజీవముగా చేయబడి పరలోకపుస్థలములలో వుంచబడ తారు. (ఎఫెసీ 2:4-7). వారు సజీవమై మన కాలములోని వాగ్దానములో ఒక భాగమును కలిగియుంటారు – వాక్యములోని ప్రతివాగ్దానములో పాలుపొందుతారు. ఓ, అది అద్భుతము. కాదా! ఈ సత్యము తప్పక మనలను ఆనందించుటనట్లు చేయదా? ఆయన వాక్యపు పిల్లలు లోకమునకు చనిపోయి మరియు యేసుక్రీస్తులో సజీవమవుతారు. వాక్యము ప్రత్యక్ష పర్చబడి మరియు నెరవేర్చబడుటకు గాను వారు ఈ ప్రస్తుత కాలములో జీవిస్తారు, దానిని దేవుడు ముందుగానే నిర్ణయించి యున్నాడు. ఆయన వాక్యములో దేనినైతే ముందుగా నిర్ణయించాడో, ఆయన వాక్యమును నెరవేర్చుట ద్వారా ఆయన వాక్యము సత్యమని తన్నుతాను రుజువు చేసుకొనుచున్నాడు. ఆయన యొక్క ముందు నిర్ణయము ద్వారా ఈ విధానములో వుండునట్లుగా ఆయన దానిని ముందుగా ఎరిగియున్నాడు. ఆయన పెండ్లి కుమార్తెను ముందుగా నిర్ణయించియున్నాడు, ఆమె అక్కడ యుంటుంది. ఎత్తబడుట సంభవిస్తుంది.

దానికి ముందే పెండ్లికుమార్తె పరిపూర్ణతలోనికి వస్తుంది. (మత్తయి 5:48). ఆయన తనకొరకు మచ్చ, ముడత లేక అట్టిది ఏదియులేని ఒక పరిశుద్ధమైన మరియు ఒక నిర్దోషమైన, ఒక మహిమకరమైన సంఘమును తనకు హాజరు పర్చుకొనగోరుచున్నాడు. (ఎఫెసీ 5:27).

దత్తత యొక్క సంపూర్ణత సంభవిస్తుంది (రోమా 8:19, 21), వాక్యమును మండించే శక్తి కుమ్మరించబడినపుడు పెండ్లికుమార్తె పరిశుద్ధాత్మతో నిజముగా తిరిగి నింపబడే అనుభవాన్ని పొందుతుంది (1పేతురు 1:3,9), ఒక్కక్షణములో ఈ మర్త్యమైనది. అమర్త్యతను ధరిస్తుంది. మరియు మనము భూమిమీద నుండి ఎత్తబడుటలోనికి తీసుకొనబడిపోతాము. (1 థెస్సలోనిక 4:13,17; 1 కొరింథీ 15:51, 54) ఎంత మహిమకరమైన వాక్యముగా యున్నదో "ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను, మనమందరము నిద్రించముగాని నిమిషములో ఒక రెప్పపాటున కడబూర మ్రోగగానే, మందరము మార్పు పొందుదుము. బూర మ్రోగును, అపుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము. క్షయమైన యీ శరీరము అక్షయతను ధరించుకొనవలసియున్నది, మర్త్యమైన యీ శరీరము అమర్త్యతను ధరించుకొనవలసియున్నది! ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినప్పుడు, ఈ మధ్యమైనది అమర్త్యతను ధరించుకొనినప్పుడు, - విజయమందు మరణము మ్రింగి వేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును".

ఇంకా మనము ముందుకు చదివితే హెబ్రీ 12:26,29 లో అన్నియూ కదిలించబడతాయి, కానీ కదిలించబడని రాజ్యము తప్ప (ఆయన వాక్యము), మనలో ముందుకు కొనసాగుతుంది.

ఆయన వాక్యము, ముందుగా నిర్ణయించబడిన సరియైన విశ్వాసపు హృదయపు నేలలో స్వీకరించబడినపుడు, ఏ సమయములోనైనా దేవుడు అది సత్యము అని రుజువు చేస్తాడు (మత్తయి 13:23). అదే మనకు అవసరమైయున్నది. ఆయన వాక్యము. ఆయన దానిని రుజువు చేస్తాడు మరియు నిర్ధారిస్తాడు, ఆయన తన వాక్యమును నిలబెట్టుకొనును! (యిర్మీయా 1:12). దీనిమీద మనము సురక్షితముగా విశ్రమింపవచ్చును. ఆ స్థలములోనే విశ్వాసి కాపాడబడతాడు వాక్యము వెనుక.

జ్ఞానయుక్తముగా వాక్యమును ప్రశ్నించుటకు మనకు ఏ హక్కులేదు. మనము కేవలము దానిని నమ్మవలసియున్నది. దేవుడు ఏమి చెప్పినను, ఆయన ఖచ్చితముగా దానిని నెరవేరునట్లు చేస్తాడు. దానిని గూర్చి నీ సొంత తలంపులు లోనికి రానియ్యవద్దు, కానీ క్రీస్తుయొక్క మనస్సు మనలో వుండునుగాక (ఫిలిప్పీ 2:5,11). ఆయన వాక్యమై యున్నాడు.

సరియైన ఘడియలో మరియు సరియైన సమయములో ఆయన వాగ్దానములు ఆయన వధువుకు బయలుపర్చబడతాయి (యోహాను 14:21). ఆయన ప్రణాళిక ప్రకారము సరియైన సమయములో ఆయన వాక్యము తేటపర్చబడుతుంది. సోదరుడు బ్రెన్హామ్ చెప్పాడు: దానిలో మిగిలినవన్నీ యేసు తన వధువును తీసుకొనవెళ్ళుటకు వచ్చు సమయములో మనకు తెలియపర్చబడతాయి. ఆ సమయము వరకు ప్రార్ధనచేద్దాము, మరియు ఆయన రాకడ కొరకు ఎదురుచూద్దాము, మరియు ఒక మంచి క్రైస్తవజీవితాన్ని జీవిద్దాము. మధ్యాకాశములో వధువును కలుసుకొనుటకు ఆయన ఎపుడు వస్తాడో ఎవరికీ తెలియదు. (మత్తయి 24:42), అయితే అది సంభవిస్తుంది. ఏడు ఉరుముల యొక్క ఏడు స్వరములు, ఆ సమయములో ఈ గొప్ప ప్రత్యక్షతను విప్పుతాయి. అందుచేత నేను నమ్మునదేమనగా సరియైన సమయములో అది మనకు బయలుపర్చబడుతుంది. మనము దానిని చూచుటకు అవసరమైన ఆ దినమున అది బయలుపర్చబడుతుంది.

ఎలాగైననూ, మనము తప్పక నిజమైన శిష్యులవలె ప్రవర్తించాలి. తండ్రి యొక్క వాగ్దానములను వారు పొందిన తరువాత వారు గొప్ప సంతోషముతో యెరూషలేముకు వెళ్ళి ఎడతెగకుండా దేవుని ఆలయములో దేవుని స్తుతించుచూ, కొనియాడుచుండిరి. (లూకా 24:44, 52),

మనమును ఆయన వాక్యములో విశ్వాసము కలిగినవారమై ఆయనను స్తుతిస్తూ ప్రతిరోజూ ఆయన వాగ్దానముకొరకు ఆయనను కొనియాడుదాము, యిదివరకే మనము వాటిని పొందియున్నాము. మరియు మరిఎక్కువగా మనలను అవి కలుసుకుంటాయి. 2కొరింధీ 1:20 లో ఆయన మాటను మనము జ్ఞాపకం చేసుకుందాం, “దేవుని వాగ్దానములు ఎన్ని యైనను, అవన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి”,

లూకా 4:21 లోని మాట ఎంత యదార్ధమో మనము దానిని మళ్ళీ, మళ్ళీ వ్యక్తిగతముగా అనుభవించుదుముగాక: "ఈ దినమున మీ వినికిడిలో ఈ లేఖనము. నెరవేరి యున్నది?". కాబట్టి మనకు నిశ్చయత యున్నది అదేమనగా ఆయన మనకు ఇచ్చిన వాగ్దానములు ఆయన సమయములో మనలో వ్యక్తిగతంగా ప్రత్యక్షపర్చ బడతాయి.

ప్రసంగి 3:1-11లో మాటలు ఎంత సత్యమో, "ప్రతిదానికి సమయము కలదు. ఆకాశము క్రింద ప్రతి ప్రయత్నమునకు సమయము కలదు. పుట్టుకకు, చచ్చుటకు, నాటుటకు నాటిన దానిని పెరికి వేయుటకు, బాగుచేయుటకు, పడగొట్టుటకు, కట్టుటకు, ఏడ్చుటకు, నవ్వుటకు, దుఃఖించుటకు మౌనముగా యుండుటకు మరియు మాటలాడుటకు...

దేని కాలమందు అది చక్కగా నుండినట్లు సమస్తమును ఆయన నియమంచి యున్నాడు. ఆయన శాశ్వత కాలజ్ఞానమును నరుల హృదయమందుంచి యున్నాడు గానీ దేవుడు చేయు క్రియలను పరిశీలనగా తెలుసుకొనుటకు అది చాలదు".

Spiritual Building - Stone No. 79 from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany

There's Coming one with a messagethat's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) Mylavaram.
Krishna Dist, A.P., Pin-521 230.
Cell: 96033 51718

(First Print: December 2015, 1000 copies)